ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ
ఎన్టీఆర్-అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, PNBS, విజయవాడ-520001

శ్రీమతి. కరుణ వాకాటి,ఐ.ఏ.యస్. ఫోన్ నెంబర్:**0866-2410017/18**

ముఖ్య కార్య నిర్వాహణ అధికారి

SERP/155/2025-SPA-SS-SERP తేది.25.02.2025

విషయం: సెర్ప్ - ఎన్టీఆర్ భరోసా పింఛన్లు - ప్రచార విధానం - పింఛన్ల పంపిణీపై కొన్ని సూచనలు - జారీ చేయటం గురించి.

*****

ఎన్టీఆర్ భరోసా పింఛను పథకాన్ని ప్రభుత్వం ప్రచార విధానంలోకి చేర్చింది. పింఛన్ల పంపిణీలో నాణ్యతను మరియు పింఛనుదారుల యొక్క సంతృప్తి స్థాయిని మెరుగుపరచడానికి పింఛను పంపిణీ మొబైల్ అప్లికేషన్‌లో ఈ క్రింది మార్పులు చేయబడ్డాయి

1. పింఛను పంపిణీ మొబైల్ అప్లికేషన్‌లో ఆడియో సందేశం (20 సెకన్లు) చిత్తూర్ మరియు కర్నూల్ జిల్లా లో ప్రవేశపెట్టడం జరిగినది. పింఛను పంపిణీ చేస్తున్నప్పుడు, పింఛను పంపిణీ చేసే ఆధికారులు వృద్ధ పింఛనుదారులకు నమస్కారాలు తెలియజేయాలి. పింఛనుదారుల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడానికి, పంపిణీ ప్రక్రియలో పింఛనుదారుల కోసం ఆడియో సందేశం వినిపించవలెను.

2. పింఛనుదారుల ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ: పింఛనుదారుల ఇంటి దగ్గర నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పింఛను పంపిణీ జరిగినప్పుడు పింఛనుదారుల ఇంటి నుండి పంపిణీ చేయు ప్రదేశం మధ్య దూరం మొబైల్ అప్లికేషన్‌లో చూపించడును. పింఛను పంపిణీ చేసే ఆధికారులు 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పింఛను పంపిణీ చేయదలచిన కారణాలను మొబైల్ అప్లికేషన్‌లో నమోదు చేసి పింఛను పంపిణీని చేయవలెను.

3.పింఛనుదారుల సౌలభ్యం కొరకు పింఛను పంపిణీ ఉదయం 6.00 గంటలకు బదులుగా ఉదయం 7.00 గంటలకు ప్రారంభించవలెను.

పింఛను పంపిణీ చేసే ఆధికారులు, పై సూచనలను పాటించి పింఛనుదారులకు అత్యంత సంతృప్తికరంగా పింఛన్ల పంపిణీ చేయాలని ఆదేశించడమైనది.

కరుణ వాకాటి ఐ.ఏ.యస్.,
ముఖ్య కార్యనిర్వహణాధికారి

కు
రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు
రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్లు, DRDAలు
రాష్ట్రంలోని అన్ని MPDO లు & మున్సిపల్ కమీషనర్లు
రాష్ట్రంలోని అన్ని గ్రామ/వార్డు సచివాలయాలు

Digitally signed by
KARUNA VAKATI
Date: 25-02-2025
19:58:35